Namaste Telangana

# మరో 423 పోస్టుల భర్తీ

- గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన ఆర్థికశాఖ
- రెవెన్యూ శాఖలో 273 పోస్టులు
- నీటిపారుదలశాఖలో 150 పోస్టులు
- త్వరలో టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఖాళీ పోస్టులను అవకాశం ఉన్నమేరకు సాధ్యమైనంత త్వరగా భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ద్వారా మరో 423 పోస్టుల భర్తీకి అనుమతినిచ్చింది. నీటిపారుదలశాఖలో 150, రెవెన్యూశాఖలో 273 ఖాళీలను నింపనున్నారు. ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ శివశంకర్ ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తమ శాఖల్లో ఖాళీలను గుర్తించిన నీటిపారుదల, రెవెన్యూ అధికారులు వాటిని భర్తీ చేయాలని టీఎస్‌పీఎస్సీకి నివేదించారు. కమిషన్ ఆ ప్రతిపాదనలను ఆర్థికశాఖ అనుమతి కోసం పంపింది. వాటిని పరిశీలించిన ఆర్థికశాఖ.. నీటిపారుదలశాఖలో 150 అసిస్టెంట్ ఇంజినీర్ల పోస్టులను, రెవెన్యూశాఖలోని ల్యాండ్ రికార్డుల విభాగంలో 273 డిప్యూటీ సర్వేయర్ల ఉద్యోగాలను భర్తీచేయడానికి అనుమతించింది. ఈ పోస్టుల భర్తీకి త్వరలో టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.